నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, బుధవారం 19 ఫిబ్రవరి 2025 | MAHABUBNAGAR NARAYANPET

ఆత్మహత్యలు బాధాకరం..

రాష్ట్రంలో రైతులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు, గురుకులాల పిల్లలు ఆత్మ హత్యలు చేసుకుం టున్నారని, ఇది చాలా బాధాకరమని కేటీఆర్ ఆందో ళన వ్యక్తం చేశారు. సమస్యకు పరి ష్కారం ఆత్మహత్య కాదని, ప్రాణం చాలా విలు వైనద న్నారు. ఆత్మహత్యకు పాల్పడవద్దని కోరారు. కష్టాలు వస్తే ఎదురిద్దాం, కలిసిక ట్టుగా ముందుకు సాగుదామని, రాబోయే రోజుల్లో అందరికీ మంచి జరు గతుందని ధైర్యం చెప్పారు. ఆత్మహత్యలన్నీ ప్రభుత్వం చేస్తున్న హత్యలేనని మండిపడ్డారు. సంవత్సరంన్నర కాంగ్రెస్ పాలనలో 430 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, 56 మంది గురుకుల విద్యార్థులు పిట్లాల్లా రాలిపో యారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

మోసపోవద్దు... గోస పడ్తం..

మోసపోవద్దు గోస పడ్తాం.. గారడీ గాళ్ల మాటలకు మోస పోయూం.. గోస పడుతున్నాం.. ఇక ముందు మోసపోవద్దు.. ఇదే విషయమై రాష్ట్ర ప్రజలను చైతన్యవంతులుగా చేసేందుకు రాష్ట్రమంతా పర్య టిస్తున్నా. అధికారంపై వ్యామో హంతో కాసుల కోసం మాయమా టలు చెబుతారు. గత ఎన్నిలల్లో ఇదే జరిగింది. నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచారు. అందుకే మరో సారి మోసపోవద్దు. స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు కాంగ్రెసోళ్లు మన ఇండ్ల వద్దకు ఓట్ల కోసం వస్తే గల్లా పట్టి నిల దీయాలి. రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12వేలు, స్కూటీ, ఇందిరమ్మ ఇండ్లు, నిరు ద్యోగ భృతితోపాటు 420 హామీలు ఏమ య్యాయని నిలదీ యాలని కేటీఆర్ పిలు పునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. చైత న్యంగా ఉండాలని, మంచి చెడులను గుర్తిస్తే ప్రజలకు మేలు జరు గతుందన్నారు. కొట్లాడి సాధిం చుకున్న రాష్ట్రాన్ని పదేండ్లు కంటికి రెప్పలా కాపా డుకొని అభివృద్ధి చేసుకున్నామని, ప్రజల కోసం నిలబ డే, కష్టపడేది బీఆర్ఎస్ మాత్ర మేనని చెప్పారు. త్వరలోనే మనకు మంచి రోజులు వస్తాయని, కేసీఆర్ సారు మళ్లీ మన ముఖ్యమంత్రిగా వస్తారని, మళ్లీ రామ రాజ్యం వస్తుందని ధైర్యం చెప్పారు. రైతులు ఎలాంటి అఘా యిత్యాలకు పాల్పడవద్దని, బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

మోసపోయాం.. తప్ప సరిదిద్దుకుంటాం..

పోయినదేదో దొరికితే ఆనందం ఎట్టుంటదో కేటీఆర్‌ను చూడగానే అలాంటి ఆనందాన్ని రైతులు వ్యక్తపరిచారు. ఆప్తు డిని చూసిన భావన రైతుల్లో కదలాడింది. కేటీఆర్‌పై పూలు చల్లుతూ తమ సంతో షాన్ని చాటుకున్నారు. మళ్లీ మాకు మంచి రో జులు రాబోతున్నాయని ఆనందం కనబరుస్తూ కేటీఆర్‌తో కరచా లౌకి ఎగబ డ్డారు. మోసపోయాం.. తప్పులను సరిదిద్దు కుంటాం.. ఇక మీ వెంటే నడుస్తామని ఆమనగల్లు ముఖ ద్వారం నుంచి రైతుదీక్ష సభాస్థలి వరకు రైతులు కేటీఆర్ వెంట ర్యాలీగా వచ్చారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా ఇవ్వ కుండా వేదనకు గురిచేస్తున్న రేవంత్ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ కల్వకుర్తి నియోజకవర్గమే కాదు..పక్క నియోజవ ర్గాలకు చెం దిన రైతులు స్వచ్ఛందంగా ఆమనగల్లు రైతు మహా దీక్షకు తరలివచ్చారు. ఆమనగల్లు రైతు దీక్ష రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతి రేక త కళ్లకు కట్టినట్లు కని పించింది.

కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుర్వ విజయ్‌కు మార్ జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. మంగళ వా రం ఎర్రవల్లిలోని వ్యవసా య క్షేత్రంలో కేసీఆర్‌ను కలి సి మొక్కను అందించి శుభా కాంక్షలు తెలిపారు.

– గద్వాల అర్బన్, ఫిబ్రవరి 18

కేసు కొట్టేయాలని నాగం పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 18, నమస్తే తెలం గాణ: అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనపై తప్పుడు కేసు నమోదు చేశారంటూ మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. 2023 నవంబర్ 26న అనుమతి లేకుండా దాదాపు 300 మందితో శ్రీపురం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాత్రి 9.30 ప్రాంతంలో ర్యా లీ, ఇతరులతో సమావేశం నిర్వహించారనే ఫిర్యాదు ఆధారంగా ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ర్యా లీ నిర్వ హించారని, అనుమతి పొంద కుండా ర్యాలీ నిర్వ హించడం చట్టవిరుద్ధమని పే ర్కొంటూ ఆ తర్వాత 2 రోజులకు నాగర్ క ర్నూల్ పోలీస్‌స్టే షన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైం ది. ఆధారాలు లేకుండా నమోదుచేసిన కేసు ను కొట్టే యాలని కోరుతూ నాగం దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ విచారణ చేపట్టనున్నారు.

జీతమడిగితే చితకబాదిన పోలీసులు

మద్దూరు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

- మూడు నెలలుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు
- ప్రశ్నించినందుకు పాఠశాల చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకుడి ఆగ్రహం
- పోలీసులకు చెప్పి స్కావెంజర్ కుమారుడిపై దాడి
- పోలీస్‌స్టేషన్ ఎదుట బాధితుల ధర్నా

మద్దూర్ (కొత్తపల్లి), ఫిబ్రవరి 18 : పూట గడవడమే కష్ట మైన పేద కుటుంబం.. మూడు నెలలుగా తనకు రావాల్సిన వేతనం అందిం చడం లేదని అల్లీ పుల్ పాఠశాలలో స్కావెంజర్‌గా పనిచేస్తున్న ఓ భీమమ్మ తన కుమారుడితో కలిసి పాఠశాల ఉపా ధ్యా యులు, ఎస్ఎంసీ చైర్‌పర్సన్‌ను అడుగగా, పోలీ సులతో చితకబాదించిన ఘటన కొత్తపల్లి మండలంలో చోటుచేసుకున్నది. ఇందుకు సంబం ధించిన బాధితుల కథనం ప్రకారం.. అల్లీ పుల్ ప్రాథమిక పాఠశాలలో భీమమ్మ పదేం డ్లుగా స్కావెంజర్‌గా పనిచేస్తున్నది. నెలకు రూ.3వేల వేతనం ఇస్తున్నారు. కాగా, ఇన్నా ళ్లుగా సాఫీగా వేతనం ఇవ్వగా, మూడు నెలలుగా పెండిం గ్‌లో పెట్టారు. కాగా, భీమ మ్మ కుమారుడు ఎల్లయ్య భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతడి భార్య నాలుగు నెలల కిందట చని పోయింది. పేద కుటుం బం కావడంతో ఆర్థికంగా ఇబ్బందు లు ఎదురయ్యాయి. తన తల్లి మూడు నెలల వేతనం రాకపోవడంతో పాఠశాల హెచ్ఎంకు ఫిర్యా దు చేశారు. ఆమె స్పందించి ఇండి యన్ ఓవర్సీస్ బ్యాంక్ నుంచి సోమవారం రశీదు తెప్పించి సంతకం చేసి స్కూల్ చైర్ పర్సన్‌కు పంపిం చారు. ఇందుకు పాఠశాల చైర్‌పర్సన్ రశీదును తిరస్కరించి నేను సంతకం చేయను.. కాంగ్రెస్‌నేత, మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డి సంతకం చేయొద్దని చెప్పాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు ఎల్లప్ప తన తల్లికి ఇవ్వాల్సిన డబ్బులు ఎందుకు ఇ వ్వడం లేదని ఆగ్రహించగా, పాఠశాల చైర్‌పర్సన్ వెంక టమ్మ, మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డి మమ్మల్ని ఎల్లప్ప తిట్టా డని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ని జాని జాలు తెలుసు కోకుండా కాంగ్రెస్ నాయ కుడు, పాఠశాల చైర్మ న్ మాటలు విని సీఐ సైదులు, ఎస్సై విజయ్‌కుమార్ ఎల్లప్పను విచక్షణ రహితంగా కొట్టా రు. విషయం తెలు సుకున్న బాధిత కుటుంబ సభ్యులు మంగ ళ వారం పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలి పారు. మూడు నెలల జీతం అడి గినందుకు అన్యాయంగా తిరస్కరించడం తోపాటు పోలీ స్‌స్టే షన్‌కు పిలిపించి కొట్టి బూ టుతో తన్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. విచక్షణా రహి తంగా కొట్టిన సీఐ, ఎస్సైని సస్పెండ్ చేయా లని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్, బీజేపీ, వివిధ సం ఘాల నాయ కులు మద్దతు తెలిపారు.

ఎస్సై వివరణ..

ఎల్లప్పపై దాడి విషయమై ఎస్సై విజయ్ కుమార్ వివరణ కోరగా, పాఠశాల చైర్‌పర్సన్ ఫిర్యాదు మేరకు విచారణ కోసం స్టేషన్‌కు ఎల్లప్పను పలిపించినట్లు తెలిపారు. విచారణ చేపట్టామని, కొట్ట లేని వివరించారు.

చార్జిషీటు అనుకూలంగా రాస్తామని..

మక్తల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రశేఖర్‌ను విచారిస్తున్న ఏసీబీ అధికారి

- రూ.20వేలు తీసుకుంటూ పట్టుబడిన మక్తల్ సీఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు

మక్తల్, ఫిబ్రవరి 18 : రేప్ కేస్ నిందితు డికి అను కూలంగా చార్జిషీటు అను కూలంగా రాస్తామంటూ రూ.20వేలు లంచం తీసు కుంటూ అడ్డంగా సీఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు అవినీతి నిరోధక శాఖకు దొరి కిన ఘటన మంగ ళవారం మక్తల్ పోలీస్‌స్టేషన్లో చోటుచే సు కున్నది. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ సీహెచ్ బాలకృష్ణ కథనం ప్రకారం.. మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనిధి ఫైనాన్స్ నిర్వ హిస్తున్న సంధ్యావెంకట్రా ములుపై ఇటీవల లైంగికదాడి కేసు నమో దైంది. కాగా, హైకోర్టుకు నుంచి బెయిల్ తెచ్చుకు న్నాడు. బెయిల్‌పై వచ్చినా మక్తల్ పోలీస్‌స్టే షన్‌లో హాజరుకావాల్సి ఉండగా, చార్జిషీటు అను కూలంగా రాస్తామంటూ సీఐ చంద్రశే ఖర్ కాని స్టేబుళ్లు నర్సిం హులు, సింగసాని శివతో కలిసి సంధ్యా వెంకట్రా ములు వద్ద రూ.20వేలు లంచం ఇవ్వాల్సిందిగా డిమాం డ్ చేశారు. దీంతో సంధ్యా వెంకట్రాములు ఈ విషయం ఏసీబీకి తెలుపడంతో మంగ ళ వారం డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా అధికారులు పట్టుకున్నారు. సీఐ, ఇద్దరు కాని స్టే బ్లన్లను అదు పులోకి తీసు కొని విచారణ చేప ట్టగుని తెలిపారు. దాడుల్లో అవినీతి నిరోధక శాఖ సీఐ లింగస్వామి, సిబ్బంది వెంకట్రావు, అబ్దుల్ ఖాదర్ సయ్యద్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

ఆమన్‌గల్‌లో రైతు మహాదీక్షకు భారీగా హాజరైన రైతులు, బీఆర్ఎస్ నాయకులు

రేవంత్ ఇంకా.. లంకెబిందెలు దొరకలేదా?

- కేసీఆర్ పాలనలో సుభిక్షం, హస్తం పాలనలో అధోగతి
- ప్రజలు ఇప్పటికైనా మంచేదో, చెడేదో గుర్తించాలి
- స్థానిక సంస్థల్లో బుద్ధి చెప్పాలి
- కేటీఆర్

- ఇంకా ఎన్నాళ్లని ప్రజలను మోసం చేస్తారు
- మీ అన్నదమ్ముల కడుపు నిండితే సరిపోతదా?
- రుణమాఫీ దేవుడెరుగు, భరోసా టకీ లేదు టుకీ లేదు
- ఏడాదిన్నరలోనే 430 మంది రైతులు, 56 మంది గురుకుల విద్యార్థుల ఆత్మహత్య
- రేవంత్‌రెడ్డిని తిట్టిన తిట్లు దేశంలో ఏ సీఎంను తిట్టలేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు
- ఆమనగల్లులో రైతు మహాదీక్ష
- భారీగా తరలివచ్చిన రైతులు, ప్రజలు

కల్వకుర్తి, ఫిబ్రవరి 18 : పాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన రేవం తోడ్డికి ఏడాదిన్నర గడిచినా ఇంకా లంకెబిం డు దొరకలేదా అని బీఆర్ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిం చారు. కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలో ప్రభుత్వ జూనియర్ కళా శాల పక్కన మంగ ళవారం మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధ్య క్షతన నిర్వహించిన రైతు మహాదీక్షలో బీఆర్ఎస్ కార్యని ర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్ర ప్రభు త్వ వైఫల్యాలపై నిప్పులు చెరిగారు. ఎన్నికలు ముందు 420 హామీలు ఇచ్చారని, వాటిని ఎందుకు అమలు చేయ డం లేదని ప్రశ్నిం చారు. అన్నదాతలకు రూ.2ల క్షల వరకు రుణ మాఫీ, ఎకరాకు రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని 15 నెలలుగా ఎందుకు గారడీ చేస్తున్నారని రేవంత్‌రెడ్డిపై మం డిప డ్డారు. ఇంకా లంకెబిం డు దొరకలేదా.. వాటి కోసం తట్టాపార తీసుకుని తిరుగుతున్నావా అని ఎద్దేవా చేశారు.

టకీ..టకీ మని రైతు భరోసా డబ్బులు పడ్డాయా..?

జనవరి 26న టకీ టకీ మని రైతుభరోసా డబ్బులు రైతు ల ఖాతాల్లో పడతాయని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పాడు.. మరీ టకీ టకీ మని రైతు భరోసా డబ్బులు పడ్డాయా అని కేటీఆర్ అన్నదాతలను ప్రశ్నించారు. రైతులు లేదు..లేదు అంటూ సమా ధానాలు ఇవ్వడంతో.. ఇదీ రేవంత్ పరిపా లన గొప్పతనం అంటూ ఎద్దేవా చేశారు. రేవంత్ అనే అతడు సహజంగా మోసకారి. మోసం చేయడం అతడి నైజం. అది ఎలాగంటే ఎన్నికలు ముందు రూ.2ల క్షల రుణామాఫీ చేస్తానని, కాంగ్రెస్ అధికారం వచ్చిన వెంటనే సోనియమ్మ పుట్టిన రోజు కానుకగా అమలు చేస్తానని, ఎక రాకు రైతు భరోసా రూ.15వేలు ఇస్తానని హామీ ఇచ్చి సోని యమ్మ రెండు పుట్టిన రోజులు గడిచిపోయాయినా రుణ మా ఫీ గంగలో కలిపి, రైతు భరోసాను రూ.12వేలు కుదించి ఇప్పటికీ టకీ లేదు.. టికీ లేదంటూ మండిప డ్డారు. ఇప్పటికీ రైతు భోసా పైసలు వెయ్యనేలేదని, కేసీఆర్ సర్కా రులో గత యాసం గో రైతుబంధు డబ్బులు జమచేసి పంపిణీ చేయ డానికి సిద్ధమవ్వగా, ఈ నీచ కాంగ్రెస్ నాయ కులు ఎన్నికల కోడ్ అంటూ అడ్డుకున్నారన్నారు. అధికా రంలోకి వచ్చిన తర్వాత వెంటనే వేశారా అంటే అదీలేదు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఓట్ల కోసం కేసీఆర్ దాచిన రైతుబంధు డబ్బులను ఇచ్చి గొప్పలు చెప్పుకున్నార న్నారు. వానకాలం రైతు బంధు డబ్బులు ఎగ్గొట్టి స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తాయని రైతు భోసా డబ్బులు వేస్తా మని ఊరిస్తున్నారని మండిపడ్డారు. ఒకటి కాదు రెండు కాదు ముఖ్యమంత్రి ఏం చెప్పినా మోస మేనని, అదేం దురదృష్ట మేమోగాని ముఖ్యమంత్రి రేవం తోడ్డిని తిట్టిన తిట్లు ప్రపంచంలో ముఖ్యమంత్రిని తిట్టక పోవచ్చు.. మరీ కొత్త కొత్త తిట్లను రేవం తోడ్డిపైకి వదులుతున్నారన్నారు.

కేసీఆర్ పాలన స్వర్ణయుగం..

కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగమని, రైతు రాజుగా ఉన్నాడని కేటీఆర్ అన్నారు. 12 విడుతలుగా రూ.73వేల కోట్లు రైతుబంధు రైతుల ఖాతాల్లో ఏ ఇబ్బందీ లేకుండా జమచే సినట్లు గుర్తుచే శారు. కరోనా కష్టకాలంలోనూ అన్న దాత అగుడు కావొద్దని రైతుబంధు ఇచ్చినట్లు తెలిపారు. రైతు చని పోతే..అతడి కుటుంబం రోడ్డు పాలు కావొద్దని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతుబీమా ఇచ్చిన ఘటన కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. రూ.లక్ష వరకు రుణ మాఫీ చేశారని, పెట్టబడుల సీజన్ వస్తే చాలు రైతులకు కేసీ ఆర్ ఉన్నాడనే అభయం ఉండేదని తెలిపారు. వానాకాలం, యాసంగి సీజన్ ప్రారం భంలోనే టింగ్ టింగ్ మని రైతు బంధు డబ్బులు పడేవని గుర్తుచే శారు. కేసీఆర్ టింగ్ టింగ్ మని ఇచ్చిన మాట నిల బెట్టుకుంటే మన మాయల మరాఠి మోసకారి ముఖ్యమంత్రి రేవం తోడ్డి టకీ టీకీ అనే కొత్త పదాన్ని చెప్పి.. రైతులకు పంగనామాలు పెడుతున్నాడని విమర్శిం చారు.

కొడంగల్ పోయినా.. కల్వకుర్తి వచ్చినా అదే భేత్కారాలు..

ముఖ్యమంత్రి రేవంత్ నియోజకవర్గం కొడంగల్ పోయి నా.. అత్తగారి నియోజకవర్గం కల్వకుర్తి వచ్చినా జనం మా త్రం ఛీ ఛీ రేవంత్ అంటున్నారన్నారు. వలస పోయిన కొ డంగల్‌లో గౌరవం లేదని, కనీసం అత్తగారి నియోజకవ ర్గంలో కూడా రేవంత్‌కు గౌరవం లేకపోవడం సిగ్గుచే ట్నా రు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా 420హామీల తో ప్రజలను మోసం చేస్తే చీత్కారాలు తప్పా సన్మానాలు చేస్తారా అంటూ నిల దీశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సం క్షేమం కోసం ఏ ఒక్క మంచిపనైనా చేశారా అంటూ కేటీ ఆర్ ప్రశ్నిం చారు. ఢిల్లీ 36 సార్లు తిరిగి 36 పైసలు కూడా తీసుకురా లేని, విదేశాల పేరుతో కాలం గడపడం సిగ్గుచే టన్నారు.

అన్నదమ్ముల కడుపునిండితే చాలా...

తన తోపాటు తన అన్నదమ్ముల కడుపునిండితే చాలనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ పాలన సాగుతుందని కేటీ ఆర్ ధ్వజమెత్తారు. సహజంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన రేవంత్ అదే పంథాతో ముందుకు సాగుతున్నార న్నారు. ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ అంటూ తన అన్నదమ్ము లతో భూవ్యాపారాలు చేయిస్తున్నాడని ఆరోపించారు. వెల్దండ మండలంలో ఇప్పటికే 500 ఎకరాలు సంపాదిం చిన రేవంత్ కుటుంబం ఈ మధ్య మరో 1000 ఎక రాలు కూడ బెట్టిందని, అత్తగారి ఊరు వద్ద మరో 1,200 ఎకరాల కోసం ట్రిపుల్ ఆర్ రోడ్డు అటు నుంచి వెళ్లేలా అలైన్‌మెంట్ మార్చారనే ఆరోప ణలు వినిపిస్తున్నాయన్నారు. ఇదంతా పక్కన బెడితే వ్యాపారాలు ఎవరైనా చేసుకోవచ్చు తప్పు లేదు గానీ.. ప్రజా సమస్యలు విస్మరించి, రైతు లను గాలికొదిలి అధికారాన్ని స్వార్థానికి ఉప యో గిం చుకోవడం ముమ్మాటికీ తప్పేనని అన్నారు.

పాలబిల్లులు, వడ్లకు బోనస్ ఇవ్వాలి..

పోసిన పాల బిల్లులు ఇవ్వకుండా, అమ్ముకున్న వడ్లకు బోనస్ ఇవ్వకుండా రైతులను వేధించడం అ త్యంత దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. పాల బిల్లు లతో బతికే రైతులు పాల బిల్లులు ఇవ్వకుంటే ఎలాగని, ప్రభుత్వానికి సిగ్గుందా అంటూ మండిపడ్డారు. 5 బిల్లులు బకాయి ఉంటే పాడి రైతులు ఎట్లా బతుకు తలని ప్రశ్నిం చారు. వెంటనే పాలబిల్లులు బకాయి లేకుండా చెల్లించా లని డిమాండ్ చేశారు. సన్న వడ్లు బహిరంగ మార్కెట్‌లో అమ్ముకున్నా రైతులకు కష్టాలు వచ్చేవి కాదని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామనడంతో సర్కారును నమ్మి రైతులు నిలువునా మునిగిపో యాలని ఆవేదన వ్యక్తం చేశా రు. మూడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు బోనస్ ఊసే లేదని, ఇంతకంటే మోసకారి ప్రభుత్వం ఇంకెక్కడైనా ఉంటుందా అని ప్రశ్నిం చారు.

జననీరాజనం..

ఎన్నికల సభ కాదు.. జనాన్ని డబ్బులు పెట్టి తీసుకురా లేదు.. తమకష్టాలు చెప్పుకుంటూ, ఇచ్చిన హామీలు అమ లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసుకునేం దుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు దీక్షకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేసీఆర్ వస్తున్నారనే సమాచారం మేరకు రైతులతోపాటు ఇతర సబ్బండ వర్గాల ప్రజలు పెద్దఎత్తున ఆమనగల్లుకు తరలివ చ్చారు. దీంతో ఆమనగల్లు గులా బీమయంగా మారి పోయింది. పెద్ద ఎత్తు న స్వాగత ఏర్పాట్లు చేశారు. పోస్టాఫీస్ నుంచి సభాస్థలి వరకు రోడ్డుకు ఇరు వైపులా కేటీఆర్‌పై పూలు చల్లారు. మ హా రైతు దీక్షలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివా స్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీలు వాణీదేవి, నవీ న్‌కుమార్‌రెడ్డి, అలం పుల్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు అంజ య్య, ఆల వెంక టేశ్వర్ రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివా సరెడ్డి, ఉప్పల వెంకటేశ్, నాగం శశిధర్‌రెడ్డి, ఎడ్మ సత్యం, విజయ్ గౌడ్, సూర్యప్రకా శ్‌రావు, గోవర్ధన్, పుట్టా రాంరెడ్డి, వెంక టయ్య గౌడ్, హైజాక్, మధుసూదన్‌రెడ్డి, ఆనంద్, యాద గిరి, శేఖర్, సోమయ్య, అల్లా జోగౌడ్, వెంకటేశ్, రాజుతో పాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీలో కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

నమ్మించి మోసగించారు..

తెలంగాణ రైతాంగా న్ని, ప్రజలను కాంగ్రెస్ ప్ర భుత్వం నమ్మించి మోస గించింది. పది లక్షల మం దికి రైతు భరోసా ఎగ షేం ది. రుణమాఫీ వంద శాతం చే స్తామని రైతులను ఇబ్బందుల పాలు చేసింది. వడ్లకు బోనస్ ఇస్తామని బోగస్ మాటలు చెప్పింది.

– నిరంజన్‌రెడ్డి, మాజీ మంత్రి

కాంగ్రెస్‌వి గారడీ మాటలు..

కాంగ్రెస్ గారడీ మా టలు ప్రజలు నమ్మొద్దు. రాబోయే ఎన్నికల్లో త గిన బుద్ధి చెప్పాలి. ఇప్ప టికే 420 హామీలిచ్చి వా టిని నెర వేర్చడంలో పూ ర్తిగా విఫలమ య్యారు. ఇంత దిగ జారుడు సర్కారును గతంలో ఎన్నడూ చూడ లేదు. కాంగ్రెస్‌పై ప్రజల తిరు గుబాటు తప్పదు.

– శ్రీనివాస్‌గౌడ్, మాజీ మంత్రి

మృత్యుకుహరాలుగా గురుకులాలు..

రాష్ట్రంలో గురుకు లా లను మృత్యుకుహరా లుగా మార్చారు. 56మంది విద్యార్థుల మృతికి కార ణమైన సీఎం రేవం తోడ్డిపై కేసు పెట్టాలి. విద్యా శాఖ మంత్రి బాధ్య తలు నిర్వ హిస్తున్న సీఎం విద్యార్థుల మృతికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. సర్కారు తీరు ఇలాగే కొనసాగితే గురుకు లాలు ఖాళీ కావడం ఖాయం.

– ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత

రైతుమహాదీక్షలో మాట్లాడుతున్న కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీలు వాణీదేవి, నవీన్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, అంజయ్య, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, గువ్వల బాలరాజు

అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం..

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో పూర్తిగా విఫలమైంది. రైతుల కష్ట, సుఖాలు తెలుసుకోవడానికి కోర్టు అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో దాపురించింది. ఇంతటి దౌర్భాగ్యపు పాలనను తెలంగాణ ప్రజలకు రావడం దురదృష్టకరం. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తాం.

– గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే

రేవంత్‌రెడ్డికి గుణపాఠం తప్పదు..

ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులను మోసగించిన రేవంత్‌రెడ్డికి గుణపాఠం తప్పదు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలు, రైతులు గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.

– జైపాల్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే

గొంతులో ఎముక ఇరుక్కొని వ్యక్తి మృతి

బాలానగర్, ఫిబ్రవరి 18 : గొంతులో ఎ ముక ఇరుక్కుని ఓ వ్యక్తి మృత్యువాత పడిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని తిర్మలాయకుం టలో మంగ ళ వారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. మహబూబ్‌గర్ మండలం దొడ్డలోనిపల్లికి చెందిన జహం గీ (49) తన మిత్రుడు కాట్రావత్ శివరాజ్‌తో కలిసి బాలా నగర్ మండలంలోని తిర్మలాయకుంటతం డాలో సోమవారం జరిగిన ఓ వివాహానికి హా జర య్యాడు. జహంగీర్ విందు భోజనం చే స్తుండగా గొంతులో ఎముక ఇరుక్కొని హఠా త్తుగా కిందపడి పోయాడు ఆయనను వెంట నే బాలానగర్ దవాఖానకు తరలించగా అప్ప టికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరిం చారు. మృతుని భార్య జయమ్మ ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసిన పోలీసులు మృత దే హాన్ని జడ్చర్ల మార్చురీకి తర లిం చారు.

పోలీస్ పహారా మధ్య భూసేకరణ సర్వే

మక్తల్, ఫిబ్రవరి 18 : నారాయ ణపేట-కొడం గల్ ఎత్తి పోతల పథకంలో భాగంగా భూసేకరణ కోసం చేప డతున్న సర్వే పోలీస్ పహారా మధ్య మక్తల్ మండలంలో కొనసా గతున్నది. మంగళ వారం సైతం మక్తల్ ఎస్సై భాగ్యల క్ష్మీరెడ్డి ఆధ్వ ర్యంలో మంతన్‌గౌడ్, కాచ్‌వార్ శివారుల్లో రెవెన్యూ అధికారులు అధికారులు సర్వే చేప ట్టారు. కార్య క్రమంలో తాసీల్దార్ సతీశ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాచ్‌వార్ శివారులో పోలీస్ పహారా మధ్య సర్వే చేస్తున్న అధికారుల